# సీఎం సభకు తరలిన గులాబీదళం


సభకు తరలివచ్చిన బోయిన్‌పల్లి గ్రామస్తులు


గులాబీమయమైన జడ్చర్లలోని కల్వకుర్తి కి వెళ్లే కూడలి


బస్సులో సీఎం సభకు వెళ్తున్న నాయకులు


బైక్ ర్యాలీగా సీఎం సభకు వెళ్తున్న నాయకులు

సీఎం కేసీఆర్ సభకు తరలివెళ్తున్న నాయకులు


కళాకారుల నృత్య ప్రదర్శన



బోనాలతో వెళ్తున్న మహిళలు


సభా ప్రాంగణంలో భవనంపై కూర్చున్న ప్రజలు


రాజాపూర్ నుంచి జడ్చర్లకు తరలివెళ్తున్న బీఆర్ఎస్ నాయకులు


పెద్దరేవల్లి నుంచి సభకు తరలివెళ్తున్న బీఆర్ఎస్ నాయకులు

బాలానగర్, అక్టోబర్ 18 : ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో బుధవారం జడ్చర్లలో నిర్వహించిన సీఎం కేసీఆర్ సభకు మండలంలోని ఆయా గ్రామాల్లోని బీఆర్ఎస్ నాయకులు, ప్రజలు తరలివెళ్లారు.

**నవాబుపేట మండలం నుంచి..**

నవాబుపేట అక్టోబర్ 18 : జడ్చర్ల పట్టణంలో ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో బుధవారం నిర్వాహించిన సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభకు మండల కేంద్రంతోపాటు వివిధ గ్రామాల ప్రజలు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు పెద్ద ఎత్తున తరలివెళ్లారు. కార్యక్రమంలో ఎంపీపీ అనంతయ్య, జెడ్పీటీసీ రవీందర్‌రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ నర్సింహులు, మార్కెట్ కమిటీ చైర్మన్ లక్ష్మయ్య, వైస్ ఎంపీపీ సంతోష్‌రెడ్డి, ముడా డైరక్టర్ చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

## నిబంధనలు అతిక్రమిస్తే చర్యలుతప్పవు

- జిల్లాకు కేటాయించిన యూరియానే విక్రయించాలి
- జిల్లా వ్యవసాయశాఖ అధికారి వెంకటేశ్


మాట్లాడుతున్న జిల్లా అధికారి వెంకటేశ్

జడ్చర్ల, అక్టోబర్ 18 : వ్యవసాయ శాఖ కమిషనర్, కలెక్టర్ ఆదేశాల మేరకు మహబూబ్‌నగర్ జిల్లాకు కేటాయింంచిన యూరియాను ఇదే జిల్లాలోనే విక్రయించాలని, అతిక్రమిస్తే లైసెన్సులు రద్దు చేస్తామని ఫర్టిలైజర్ ఏజెన్సీలు, సేల్స్ అధికారులకు, మేనేజర్లను జిల్లా వ్యవసాయశాఖ అధికారి వెంకటేశ్ హెచ్చరించారు. బుధవారం జడ్చర్లలోని వ్యవసాయశాఖ ఏడీఏ కార్యాలయంలో మండలంలోని ఫర్టిలైజర్ ఏజెన్సీలు, సేల్స్ అధికారులకు, గోదాం మేనేజర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. యాసంగి పంటలకు సంబంధించిన ఎరువులను వ్యవసాయశాఖ కమిషనర్ నుంచి కేటాయించబడతాయన్నారు. కమిషనర్, కలెక్టర్ ఆదేశాల మేరకు మహబూబ్‌నగర్ జిల్లాకు కేటాయింంచిన యూరియాను ఇక్కడే విక్రయించాలని, అలా కాకుండా ఇతర ప్రాంతాల్లో విక్రయిస్తే లైసెన్సులు రద్దు చేస్తామన్నారు. కేయించిన ఎరువులు రిటైలర్లకు ఇచ్చిన వెంటనే ఏజెన్సీలు ఆర్‌వో అందజేయాలని సూచించారు. ఆర్‌వో లేకుండా రిటైలర్ల దుకాణాల్లో ఎరువులు ఉంటే వాటిని సీజ్ చేసి లైసెన్సు రద్దు చేయడం జరుగుతుందన్నారు. సమావేశం అనంతరం జడ్చర్లలోని జాను ఫర్టిలైజర్ దుకాణంలో పీవోఎస్ స్టాక్, గ్రౌండ్ స్టాక్‌ను తనిఖీ చేశారు. సమావేశంలో జడ్చర్ల డివిజన్ ఏడీఏ ఆంజనేయులు, జడ్చర్ల వ్యవసాయశాఖ అధికారి గోపినాథ్, ఫర్టిలైజర్ టెక్నికల్ ఏవో కొమురయ్య, పాల్గొన్నారు.

## బొడ్రాయి ఉత్సవాలు ప్రారంభం

బాలా నగర్, అక్టోబర్ 18 : మండలంలోని పెద్దాయపల్లిలో బొడ్రాయి ఉత్సవాలు బుధవారం ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఉదయం పుణ్యా వాహనం, గణపతి పూజ, నవగ్రహ పూజ, దీక్షా ప్రకటన, గోపూజలను నిర్వహించి, తీర్థ ప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ శంకర్, మాజీ ఎంపీటీసీ లక్ష్మయ్య, గోవర్ధన్‌రెడ్డి, లింగం, జనార్దన్, నర్సింహులు, రాజు, మురళీ ఉన్నారు.

## పోలింగ్ కేంద్రాల పరిశీలన

బాలా నగర్, అక్టోబర్ 18 : మండలంలోని చిన్నరేవల్లి, పోచమ్మ గడ్డతండా, తిరుమలగిరి గ్రామాల్లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను బుధవారం ఎంపీడీవో కృష్ణారావు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..పోలింగ్ కేంద్రాల్లో ఓటర్ల కోసం అన్ని వసతులు కల్పించేందుకు ఇప్పటి నుంచి చర్యలు తీసుకోవాలని సూచించారు.కార్యక్రమంలో బీఆర్ఎస్‌నాయకుడు చంద్రమౌళి ఉన్నారు.

## వైభవంగా దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు

జడ్చర్ల టౌన్, అక్టోబర్ 18 : దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా జడ్చర్లలోని పలు ఆలయాల్లో అమ్మవారిని వివిధ రూపాల్లో అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు.స్థానిక వాసవీ కన్యకాపరమేశ్వరి ఆలయంలో బుధవారం ఆర్యవైశ్య యువజన సంఘం ఆధ్వర్యంలో అమ్మవారిని అన్నపూర్ణాదేవిగా అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు. అలాగే చిన్నారులు 108 కలశాలతో ఊరేగింపుగా బయలుదేరి అమ్మవారికి అభిషేకం చేశారు. పాత బజార్ ఆంజనేయస్వామి ఆలయం, చైతన్య నగర్ బంగారు మైసమ్మ ఆలయం, సాయి నగర్ కాలనీలోని సకలదేవతల ఆలయం, విద్యా నగర్‌కాలనీలోని సంతోషిమాత ఆలయం, గౌరీశంకర్‌కాలనీలో అమ్మవారిని వివిధ రూపాల్లో అలంకరించి పూజలు చేశారు. అలాగే మహిళలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి బతుకమ్మ ఆడారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

NAMASTHE TELANGANA CLASSIFIEDS

**PLOT FOR SALE**

★ ధమాకా తగ్గింపు ప్రతి ప్లాట్‌పై '1' లక్ష రూపాయలు మరియు 5 గ్రాముల బంగారం ఉచిత బహుమతి. ఇట్టి అవకాశం ఈ నవరాత్రులు మొదలు దీపావళి వరకు మాత్రమే. కొత్త కలెక్టరేట్ దగ్గర, అమిస్తాపూర్, మహబూబ్‌నగర్. త్వరపడండి.
**Cont. 7799955358, 7799955357**
NT-MBNR

**WANTED**

★ సోనాలికా షోరూం శ్రీలక్ష్మీ ట్రాక్టర్స్ కల్వకుర్తిలో పని చేయుటకు సేల్స్‌మెన్లు, రిసెప్షనిస్ట్ (లేడిస్) కావలెను. **Call +91 9059899575, 9885781835, 9398226899**
NT-MBNR

★ రామకృష్ణ గ్రూప్ Hyd, VJA శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల సేవకు, బేబి కేర్, ఇంటి/ వంటపని చేయుటకు వర్కర్స్ కావలెను. భో|| + వ|| + జీతం: 15-22 వేలు. ఏజెంట్లకు 5000/- కమీషన్. ఫోన్: 9281452833, 9281452844.
NT-320501-All

**PLOT FOR SALE**

★ కల్వకుర్తి నుండి జెడ్చర్ల హైవే ఫేసింగ్ ఉరుకొండ మండల్ గేట్ దగ్గర DTCP లేఅవుట్‌లో అన్ని డెవలప్‌మెంట్‌లతో ప్లాట్లు కలవు. Ph: 9603444402, 9966087871.
NT-310400

**CHANGE OF NAME**

★ I, KATHAL HUSSAIN, S/o. Sardhar Ahmed, R/o. H.No. 1-121/A, Ankilla (Vi), Koialkonda-Mandal, Mahabubnagar Dist.-509 371, TS, have Changed My Name as MD KATHAL HUSSAIN.
NT-320254

**ప్రకటన**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లైయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/- Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794